# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 17, ఫిబ్రవరి 2024 పేజీలు - 8




## ఏసీబీ వలలో అవినీతి చేప

నల్లగొండ జిల్లా బ్యూరో

3 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన నల్గొండ ఆసుపత్రి సూపరింటెండెంట్ నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏసీబీ వలకు శుక్రవారం ఓ అవినీతి చేప చిక్కింది. వివరాల్లోకి వెళితే డ్రగ్ (మెడిసిన్) సప్లయ్ కాంట్రాక్టర్ రాపోలు వెంకన్న ద్వారా గత కొంతకాలంగా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి మందులు సరఫరా చేస్తున్నాడు. గత నెలలోనే ఇతడి వద్ద రూ. లక్ష లంచం తీసుకున్న సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చునాయక్ తాజాగా మరింత డబ్బు ఇవ్వాలని లేదంటే ముందే టెండర్ వేస్తానంటూ బెదిరించాడు. దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించగా ఇవాళ ఉదయం సూపరింటెండెంట్ లచ్చునాయక్ రూ. 3 లక్షలు లంచం తీసుకుంటుండ గా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

## ఈవిఎంలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

నల్గొండ జిల్లా బ్యూరో

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాములో నిర్వహిస్తున్న ఈవీఎంల మొదటిస్థాచి తనిఖీని జల్లా కలెక్టర్ హరిచందన దాసరి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ నెల 5 నుండి ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో 20 మంది ఈసీఐఎల్ ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహిస్తున్నారు. శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 5 శాతం ఈవీఎంల మాక్ పోలింగ్ సైతం నిర్వహించడం జరిగింది. కాగా జిల్లాలో 4222 బ్యాలెట్ యూనిట్లు, 2296 కంట్రోల్ యూనిట్లు, 2784 వివిప్యాట్లు ఉండగా, వీటన్నింటికీ మొదటిస్థాయి తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో 4072 బ్యాలెట్ యూనిట్లు, 2291 కంట్రోల్ యూనిట్లు, 2779 వివిప్యాట్లు ఎన్నికల నిర్వహణకు ఉన్నాయని, తక్కినవి ఈసీఐఎల్‌కు పంపిచినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ తరుపున ఎన్.అశోక్, బీఆర్ఎస్ నుండి బి. పిచ్చయ్య, సీపీఐఎం నుండి పి.నర్సిరెడ్డి, బీఎస్పీ నుండి కె. కాన్షిరామ్, ఎస్.కె. చాంద్‌పాషా, బీజేపీ నుండి పి. లింగస్వామి, టీడీపీ నుండి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.





## నిర్మాణ పనుల పై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్గొండ జిల్లా బ్యూరో

మండల పరిషత్ అభివృద్ధి అధికారులు గ్రామాలలో త్రాగునీరు, పరిశుభ్రతతో పాటు నిర్మాణ పనులు పూర్తిపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎంపీడీవోల సమీక్ష సమావేశానికి ఆమె హాజరయ్యారు. అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్మించనున్న టాయిలెట్లు, సీసీ రోడ్లు, సబ్ సెంటర్ల పూర్తికి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులు సైతం త్వరితగతిన ఈ పనులు పూరిత చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు గ్రామాలలో తాగునీటి పరిస్థితిని విశ్వేషించాలని, ఏ గ్రామానికి ఎక్కడ నుండి తాగు నీరు వస్తున్నది, ఎంతవరకు వస్తున్నది అన్న విషయాలను తెలుసుకోవాలని, గ్రామీణ త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించాలన్నారు. వేసవి దృష్ట్యా ఎక్కడా మొక్కలు ఎండిపోకుండా చూడాలని , ఉపాధి హామీ పతకం కింద మెటిరియల్ కాంపోనెంట్ పనులపై దృష్టి సారించాలని కోరారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఆయా మండలాల వారీగీ చేతి వృత్తుల వారిని గుర్తించి లక్ష్యాన్ని నిర్దేశించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చి నూటి కి నూరు శాతం వీటిని పూర్తిచేసి తీరాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పూర్తిపై దృష్టిసారించాలన్నారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వర్‌రావు, జెడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండల్‌రావు, ఎల్డీఎం శ్రామిక్ తదితరులు హాజరయ్యారు.





## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

### గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ టెస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుం ది అని గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ టెస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోనీ శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గుత్తా అమిత్ రెడ్డినీ శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మిరియాల మధుకర్, ఆలయ కమిటీ చైర్మన్ కొంగరి కృపానంద్, మిరియాల శ్రీనివాస్, పృథ్వీరాజ్, మిరియాల వెంకన్న పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి యువత రావాలి : నాయిని భరత్



అర్బన్ మేజర్‌న్యూస్: రాజకీయాల్లోకి యువత రావాలని, చట్టసభలలో బీసీల రాజ్యాధికార దిశగా యువత ఉద్యమించవలసిన అవసరం ఉందని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో బీసీ ప్రజా సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం కులగణన చేపడతామని చెప్పడం సంతోషించదగ్గ విషయమని అది తర్వరగా జరిపించాలని కోరారు. కులగణనపై చట్టం చేసి త్వరగా కులగణన చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం హైదరాబాద్ అధ్యక్షులు కొల్లు సతీఫ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సంపత్ యాదవ్, నాయకులు పి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ బీసీ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షునిగా సుంకరి మల్లేష్ వర్మ, రామన్నపేట మండల అధ్యక్షునిగా నరసింహా చారికి రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ నియామక పత్రాలను అందజేశారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా

వివరాలు 8లో

## రెండవ రోజు అధ్యయనోత్సవాలలో భాగంగా

# పురప్పాట్టు సేవ, తిరుమంజనము



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధం అలయమైన పాతగుట్టలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం రెండవ రోజు వైభవంగా అధ్యయనోత్సవాలు జరుగుతున్నాయి.15 వతేదిన ప్రారంభమైన అధ్యయనోత్సవాలు 18 వతేది వరకు కొనసాగనున్నాయి. 2వ రోజు అధ్యయనోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారికి పురప్పాట్టు సేవ తిరుమంజనము. నిర్వహించిన ఆలయ అర్చకులు సాయంత్రం పురప్పాటు సేవా ప్రబంధ సేవకాలము. జరిపినారు. ఆలయ సంప్రదాయ ప్రకారం వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారికి 2వ రోజు అధ్యయనోత్సవాలు కనుల విందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు, ఆలయ ఈవో ఎం. రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు, విజయ్, శ్రీకాంత్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కొండపైన నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శుక్రవారం కొండపైన బస్టాండ్ ప్రాంగణంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొండపైన బ్రాంచ్ వారి నూతన ఏటీఎం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో శ్రీయుత కార్యనిర్వాహణాధికారి, అనువంశిక ధర్మకర్త, ఉప కార్యనిర్వహణాధికారి బ్యాంక్ అధికారులు జోనల్ మేనేజర్ దారాసింగ్ నాయక్, వి.కృష్ణమోహన్ రీజనల్ మేనేజర్, సెంట్రల్ బ్యాంక్ క్యాషియర్ మౌని, సిబ్బంది, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# మేడిగడ్డ పాపం బిఆర్ఎస్ పార్టీదే

## పూస బాలకిషన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మేడిగడ్డ ప్రాజెక్టు డ్యామేజీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి వల్లే జరిగిందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ విమర్శించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగింతకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకుంటూ సంతకం చేసి ఈరోజు ప్రజలని తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని ఆయన అన్నారు. మాజీ సీఎం కేసిఆర్ నల్లగొండ సభలో మాట్లాడిన తీరు దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందని ఆయన విమర్శించారు. గత తొమ్మిది సంవత్సరంలో బిఆర్ఎస్ హయాంలో అనేక ప్రభుత్వం పాఠశాలలు మూతపడ్డాయని, లేక ఉంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురు చూశారని పూస బాలకిషన్ అన్నారు. పేరుకే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసిన బోధించడానికి ఉపాధ్యాయులు లేక గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ఆయన అన్నారు. 9 ఏళ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, పూస బాలకిషన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2నెలలు పూర్తి కాలేదు అప్పుడే మా ముఖ్యమంత్రి మీద, ప్రభుత్వం మీద నిందలు సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, పూస బాలకిషన్ తెలిపారు.

# మునుగోడు నూతన ఎంపీడీవోగా కె.పూజ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం నూతన ఎంపీడీవోగా కె.పూజ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న రాపర్తి భాస్కర్ యాద్రాధి జిల్లా పోచంపల్లికి బదిలీ కాగా కె.పూజ సంగారెడ్డి జిల్లా సదాశివ పేట మండలం బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు కార్యాలయ సూపరింటెండెంట్ మేకల విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వెంకట రమణ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.పూజ మాట్లాడుతూ మండలములోని సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# ప్రతి ఒక్కరు శ్రీ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి

## – కంకణాల వెంకట్ రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు శ్రీ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో సమైక్య నగర్ శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, వార్డు నెంబర్స్ నక్కనమోని శీను, అనంతుల చిన్న మల్లేష్, మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య, రాములు, కూన మహేందర్, జంగయ్య, బిక్షమయ్య, జక్కుల సత్యనారాయణ, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, జంతి వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్ విజయవంతం




నూతనకల్, మేజర్‌న్యూస్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తలపెట్టిన భారత్ బందు సందర్భంగా సందర్భంగా ఏఐకే ఎమ్ఎస్, సిఐటియు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఎం ఆధ్వర్యంలో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలలను దుకాణాలను సంపూర్ణంగా బందు చేయించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద విధానాలను ఫాసిస్ట్ పద్ధతులను ఖండిస్తూ భారత రాజ్యాంగాన్ని రక్షించాలని రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని మతోన్మాద పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు పాల్గొని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కందాల శంకర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పెద్దింటి రంగారెడ్డి, ఏ ఐ కె ఎమ్ ఎస్,సిఐటియు నాయకులు కూసు సైదులు, బొజ్జ శ్రీను,తొట్ల లింగయ్య, దేశ మధు, సుంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మున్నా అశోక్, మల్లయ్య, వెంకటరెడ్డి మనీ సోమయ్య, బొజ్జ విజయ్, గజవెల్లి శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి,ముండ్ల సంజీవ, దగ్గుల రామచంద్రు, నరేష్,బాణాల విజయ రెడ్డి, బాణాల శివారెడ్డి,పులుసు సతీష్, తిరుమలేశు, శ్రీను, ముత్యలింగం,కార్మికులు రైతులు యువకులు పాల్గొన్నారు.

# నూతనకల్ ఎస్ఐగా జూకూరి సైదులు




నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల నూతన ఎస్ఐగా జూకూరి సైదులు శుక్రవారం బాధ్యతలను స్వీకరించినట్లు తెలిపారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన సిహెచ్ నరేష్ బదిలీపై సూర్యాపేట వెళ్లగా నల్లగొండలో విధులు నిర్వహించిన తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకై అహర్నిశలు శ్రమిస్తానని, దానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం ఎస్ఐని పోలీస్ సిబ్బందితో పాటు ఆయా సంఘాల నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యాంగం నిర్ధేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు.

# అపార్ట్ మెంట్ మెయింటినెన్స్‌కు బలమైన చట్టం తీసుకురావాలి

**- నివాసితుల వద్ద వసూలు చేసిన డబ్బులు ఇష్టానుసారంగా ఖర్చులు - అపార్ట్ మెంట్‌లలో మెయింటెనెన్స్ పేరుతో అవినీతి - ఇటు ఫ్లాట్ ఓనర్లు నష్టపోతున్నారు - అటు అసోసియేషన్ పేరుతో చట్టాలను ఉల్లంఘిస్తున్నారు - అపార్ట్ మెంట్ మెయింటెనెన్స్ యాక్ట్ తీసుకురావాలి, తద్వారా అవినీతి తగ్గుతుంది -సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు లేఖ**



కె.పి.హెచ్.బీ. కాలనీ, మేజర్ న్యూస్: అపార్ట్ మెంట్ సముదాయాల మెయిం టనెన్స్ కి ఒక బలమైన చట్టం తీసుకురావాలని కోరుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎంకు ఆయన ఓ లేఖను ఫాక్స్ ద్వారా పంపారు. పట్టణీకరణ నేపథ్యంలో నగరాలలో, పట్టణాలలో అపార్ట్ మెంట్ సముదాయాలలో, విల్లాలలో నివసించే వారు రోజు రోజుకీ పెరుగుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో నివసించేవారు రోజురోజుకు పెరుగుతున్నారని, అపార్ట్ మెంట్ లలో ఎక్కువ నివాసం ఉంటున్నారని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. నివాసితుల సమిష్టి సౌకర్యాల కోసం ఒక సొసైటీ ఏర్పాటు తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందని, ఆ సొసైటీ పటిష్టమైన చట్టపరిధిలో ఉండాలని సూచించారు. అపార్ట్ మెంట్ యాక్ట్ ప్రకారం కో ఆపరేటివ్ సొసైటీ లో నివాసితుల మెయింటనెన్స్ సంఘాలు కో ఆపరేటివ్ సొసైటీ యాక్ట్ క్రింద తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని అపార్ట్ మెంట్ యాక్ట్ చెబుతున్నదని వినతి పత్రంలో వివరించారు. మెయింటనెన్స్ చెల్లించే ప్రతి వారికి

ఆ సొసైటీ జవాబుదారీగా ఉండాలని, ప్రస్తుత అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాల విధానం అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని పేర్కొన్నారు. అపార్ట్ మెంట్ లో నివసిస్తూ మెయింటనెన్స్ చెల్లించే వారికి సరి అయిన సమాధానం చెప్పే వాతావరణం కనిపించడం లేదన్నారు. అపార్ట్ మెంట్ సొసైటీలు నేడు సమాజ సేవకుల చేతుల్లో కాకుండా,.కొంతమంది పెత్తందార్ల చేతిలో బందీ అయినదని వినతి పత్రంలో వివరించారు. మెయింటనెన్స్ చెల్లించేవారు మౌనంగా బాధపడుతూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తొమ్మిది నుండి పది కోట్ల రూపాయల పైనే లావాదేవీలు జరుగుతున్నా అపార్ట్మెంట్ మెయింటనెన్స్ సంఘాల కు చట్టబద్దత లేదని, చట్టబద్దత లేని విషయం అడిగేవారు లేరు. అడిగినా చెప్పేవారు లేరన్నారు. యావరేజ్ రోజు వారి ఖర్చు రెండు లక్షల కి మించి వున్నా కూడా మెయింటనెన్స్ చెల్లించే వారికి ఆ ఖర్చుల వివరాలు తెలియవని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.రోజు వారి క్యాష్ బుక్ బ్యాలెన్స్ ఎంతో,.ఓపెనింగ్ బ్యాలెన్స్ ఎంతో ,క్లోజింగ్ బ్యాలెన్స్ ఎంతో, రోజువారీ జమా ఖర్చులెంతో మెయింటనెన్స్ చెల్లించే వారికి తెలియదు. అడిగినా చెప్పరని లేఖలో పొందుపరిచారు. క్యాష్ బుక్ మెయింటైన్ చేయడం ప్రతి సొసైటీ కి చట్టపరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్యాష్ బుక్ అనేది మెయింటెనెన్స్ చెల్లించే వారి పబ్లిక్ డాక్యుమెంట్ అని పేర్కొన్నారు..సంవత్సరానికి ఒకసారి జనరల్ బాడీ సమావేశంలో గుండుగుత్తా స్టేట్మెంట్ ఇస్తారు. 365 రోజుల్లో ఖర్చుపెట్టిన కోట్లాది రూపాయలు సద్వినియోగ ఖర్చులేమిటి, దుర్వినియోగ ఖర్చు లేమిటి అనేది జనరల్ బాడీ మీటింగ్ లో తెలుసుకోవడం,అడగడం మెయింటనెన్స్ చెల్లించే వారికి సాధ్యమేనా? అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాలు, మెయింటనెన్స్ చెల్లించే వారి ప్రయోజనాల కన్నా సొసైటీ పెత్తందారుల ప్రయోజనాలకే అడ్డాగా మారిందని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాలలో జరుగుతున్న అవకతవకలను అరికట్టి మెయింటనెన్స్ చెల్లించే వారి ప్రయోజనాలను కాపాడే పటిష్టమైన అపార్ట్మెంట్ మెయింటనెన్స్ యాక్ట్ తీసుకురావలసినదిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఆ యాక్ట్ లో కో- ఆపరేటివ్ అధికారులే కాకుండా సంఘాల అవకతవకలను అరికట్టే అధికారం జిల్లా కలెక్టర్ కు, పోలీస్ శాఖ వారికి మెయింటనెన్స్ చెల్లించే వారి ఫిర్యాదులపై విచారించి తగు చర్యలు తీసుకునేటట్లు చట్టంలో పొందుపరచవలసినదిగా ముఖ్యమంత్రి కీ రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# బిఎస్‌పి పేరుతో క్రైస్తవ మాఫియా సాగిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్..!

**- విశ్వహిందూ పరిషత్ ఘాటు విమర్శ -ప్రవీణ్ కుమార్ పాస్టరా..? లేక నాయకుడా..? -అక్రమంగా అరెస్టు చేసిన భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి -క్రైస్తవులుగా కొనసాగుతూ ఎస్సి సర్టిఫికెట్‌తో లబ్ధి పొందుతున్న వారి సర్టిఫికెట్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ -శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ.. విద్వేషాలు సృష్టిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయాలి -అక్రమ కేసులను నిరసిస్తూ మోకిలా పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి తీరుతాం**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బహుజన్ సమాజ్ వాది పార్టీ పేరుతో మాజీ పోలీసు అధికారి అర్.ఎస్. ప్రవీణ్ కుమార్ రాజకీయం చేస్తున్నాడా..? లేక క్రైస్తవ మత ప్రచారం చేస్తూ పాస్టర్ గా కొనసాగుతున్నాడా..? అని విశ్వహిందూ పరిషత్ ప్రశ్నిస్తోంది. తను ఉద్యోగం చేసినన్ని రోజులు హిందూ ధర్మంపై విపరీతమైన దాడి చేసి, క్రైస్తవ మతమార్పిడికి బీజాలు వేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. ప్రస్తుతం బహుజన సమాజ్ వాది పార్టీని అడ్డం పెట్టుకొని హిందూ ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపించింది. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో జరిగిన గొడవలను రెచ్చగొడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను వెంటనే అరెస్టు చేయాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రోడ్డు నిర్మాణం పనుల సందర్భంగా క్రైస్తవ మాఫియా కావాలని హిందువులపై దాడికి దిగబడుతుందని విమర్శించారు. అసలు క్రైస్తవులుగా కొనసాగుతున్న వ్యక్తులు ఎస్సీలుగా చెప్పుకోవడం సరికాదని, అది రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. ఎస్సీ సర్టిఫికెట్ పేరుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొనసాగిస్తున్న క్రైస్తవులను వెంబడే గుర్తించి వారి సర్టిఫికెట్లను రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది. చర్చి కోసం పోరాడుతున్న ఎస్సీలు ఎవరైతే ఉన్నారో వారందరి సర్టిఫికెట్లను రద్దు చేసి బీసీ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. అందుకు కలెక్టర్ ను కోరుతామని చెప్పారు. వాళ్ల సర్టిఫికెట్ రద్దు కోసం ఇంతకు మించిన పెద్ద ఎవిడెన్స్ ఇంకొకటి లేదని తేల్చి చెప్పారు. అమాయక హిందువుల ఇళ్లలోకి చొరబడి దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులను నమోదు చేసి అన్యాయంగా అరెస్టు చేస్తున్న పోలీసులు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని విధ్వంసాలకు పాల్పడుతున్న క్రైస్తవ మాఫియాను అడ్డుకొని తీరుతామని.. వారిని రెచ్చగొడుతూ హిందువులపై ఉసుగొలువుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బహుజన్ సమాజ్ వాద్ పార్టీ నీ అడ్డం పెట్టుకొని క్రైస్తవ మతమార్పిడికి పాల్పడుతున్న వ్యక్తిపై ఆ పార్టీ జాతీయ నేత మాయావతి కూడా దృష్టి సారించాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. గురువారం రాత్ర నుంచి అన్యాయంగా అరెస్టు చేసిన బజరంగ్ దళ్ కార్యకర్తలను వెంబడి విడుదల చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. భాగ్యనగర్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉన్నటువంటి బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. అరెస్టు చేసి గృహ నిర్బంధించినటువంటి కార్యకర్తలను వెంబడే వదిలిపెట్టాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమని నేతలు హెచ్చరించారు. ఎంతటి నిర్బంధాలు కొనసాగిన మోకిలా పోలీస్ స్టేషన్ ను ముట్టడించి తీరుతామని స్పష్టం చేశారు.



# 18న మహతీ సాహితీ కవి సంగమం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః మహతీ సాహితీ సంగమం కార్యక్రమం రవీంద్రభారతిలో ఈనెల 18న ఉ.10గం-సా.5గం.లవరకు నిర్వహించనున్నారు. డా.ఏనుగు నర్సింహారెడ్డి,నాళేశ్వరం శంకరం, డా.మామిడి హరిక్రిష్ణ, మేక రవీంద్ర, సాధనాల వెంకటస్వామి అతిథులుగా హాజరవుతారు.పి.వేణుగోపాలరావు, దాసరి చంద్రమౌళి,మహాలక్ష్మి,కొమరగిరి గీతాశైలజ,డా.అడిగొప్పల సదయ్య,మోహన్‌రావులు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.ఈమేకు సదయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు.

# హలీమ్‌ను ముందుగానే అందిస్తున్న ప్యారడైజ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాత హైదరాబాదీ బిర్యానీ పారడైజ్ బిర్యానీ, హైదరాబాద్ భోజన ప్రియులు ఎంతగానో ఇష్టపడే ప్రత్యేకమైన పారడైస్ హలీంను అందించడానికి సిద్ధమైంది. వినియోగదారులు తమ ఇష్టమైన హలీమ్‌ను అన్ని ప్యారడైజ్ అవుట్‌లెట్‌ల నుండి డైన్-ఇన్‌లు, టేక్-అవేలు, జొమాటో, స్విగ్గి, ప్యారడైజ్ బిర్యానీ యాప్ వంటి డెలివరీ భాగస్వాముల ద్వారా ఆస్వాదించవచ్చు. ఇది దేశవ్యాప్తంగా వివేచనాత్మకమైన అంగిలితో ప్రతిధ్వనిస్తుంది. మటన్ హలీమ్ ధర రూ.269/-, చికెన్ హలీమ్ రూ.219/-. ఫ్యామిలీ ప్యాక్‌లు కూడా తగ్గింపు ధరలకు లభిస్తాయి.ప్యారడైజ్ సిఈఓ గౌతమ్ గుప్తా మాట్లాడుతూ అందరికి ఇష్టమైన హలీమ్‌ను తిరిగి తీసుకురావడం పట్ల మేము సంతోషిస్తున్నామనీ అందుబాటు ధరలలో మటన్, చికెన్ హలీమ్ లను అందజేస్తున్నాము. ప్యారడైజ్‌కు ప్రసిద్ధి చెందిన అసమానమైన రుచి, నాణ్యతను అందించడంపై మా దృష్టి ఉంటుందనీ, అయితే అనుకూలమైన మార్గాలను అందిస్తోందనీ అన్నారు.ప్యారడైజ్ సిఓఓ సిద్ధార్థ్ అరోరా మాట్లాడుతూ ప్యారడైజ్‌లో హలీమ్ మా కస్టమర్లకు అందించే ఆనందాన్ని మేము అర్థం చేసుకున్నామనీ, వివిధ ప్యాక్ సైజులు, కాంబోలు, అనుకూలమైన ఆర్డర్ ఎంపికలతో, ఈ అనుభవాన్ని మరింత ఆనందదాయకంగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామనీ అన్నారు.ప్యారడైజ్ ఆసియా ఫుడ్ కాంగ్రెస్‌లో రెస్టారెంట్ సర్వింగ్ ది బెస్ట్ బిర్యానీ అవార్డును, ఇండియా ఫుడ్ ఫోరమ్‌లో గోల్డెన్ స్పూన్ అవార్డును, రెస్టారెంట్ క్యూఎస్ఆర్ కేటగిరీలో ఇండియాస్ రిటైల్ ఛాంపియన్స్ అవార్డును కూడా గెలుచుకుంది. కొన్ని సంవత్సరాలుగా వారు తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్స్, జిహెచ్ఎంసి , టైమ్స్ ఫుడ్ అవార్డు, ప్రైడ్ ఆఫ్ తెలంగాణ, లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుల నుండి అనేక ప్రశంసలు, పురస్కారాలను గెలుచుకున్నారు.

# శ్రీలంకలోని మతపరమైన ప్రదేశాలను సందర్శించిన భారత హైకమిషనర్





హైదరాబాద్, మేజర్ న్యూస్: శ్రీలంకలోని భారత హైకమిషనర్ సంతోష్ ఝూ ఉత్తర ప్రావిన్స్‌లో తన పర్యటనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అనేక మతపరమైన ప్రదేశాలను సందర్శించారు. రెండు దేశాల మధ్య సత్సంబంధాల కోసం ప్రార్థించారు. హైకమిషనర్ రామసేతును సందర్శించారు.భారతదేశం నుండి మంజూరు చేసిన సహాయంతో పునరుద్ధరించ బడిన ఆలయాన్ని కూడా సందర్శించారు. అతను భారతదేశం యాత్రికుల కోసం మౌలిక సదు పాయాలను విస్తరిస్తున్న ప్రసిద్ధ స్థానిక చర్చిని సందర్శించాడు.వాణిజ్య సంబంధాలతో పాటు, భారతదేశం - శ్రీలంక పురాతన కాలం నుండి బలమైన సాంస్కృతిక, మతపరమైన సంబంధాల యొక్క సుదీర్ఘ చరిత్రను కలిగి ఉన్నాయి. భారతీయ హైకమిషనర్ యొక్క ఈ మతపరమైన పర్యటన రెండు దేశాల మధ్య ఈ పురాతన భాగస్వామ్య వారసత్వాన్ని మరింత బలోపేతం చేసింది.కొలంబోలోని భారత హైకమిషన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'యెక్స్'లో ఇలా వ్రాస్తూ, హై కమిషనర్ సంతోష్ ఝూ తన ఉత్తర ప్రావిన్స్‌లో చారిత్రక మధు చర్చిలో ఆశీర్వాదం తీసుకోవడం ద్వారా తన పర్యటనను ప్రారంభించారు. అతను ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించాడు. భారతదేశం నుండి శ్రీలంక చర్చికి వచ్చే యాత్రికుల కోసం భారతదేశం మౌలిక సదుపాయాలను విస్తరిస్తోంది.భారతదేశం- శ్రీలంక మధ్య భాగస్వామ్య వారసత్వం, బలమైన సాంస్కృతిక బంధాలను అండర్లైన్ చేస్తూ, హైకమిషనర్ సంతోష్ ఝూ రామసేతును సందర్శించారు. భారతదేశం- శ్రీలంక సంబంధాల ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు అని హైకమిషన్ మరొకటి రాసింది.భారతదేశం నుండి మంజూరు చేసిన సహాయంతో పునరుద్ధరించబడిన పురాతన తిరుకేతీశ్వరం ఆలయంలో హైకమిషనర్ ప్రార్థనలు చేశారని ఇండియన్ మిషన్ తెలిపింది.

సూర్య



# వైభవంగా రథసప్తమి వేడుకలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. రథ సప్తమి వేడుకల సందర్భంగా ఉదయం స్వామిఅమ్మవార్లను సూర్యప్రభ వాహన సేవపై ఆలయ తీరు మాడవీధుల్లో ఊరేగించారు. స్వామిఅమ్మ వార్లను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి.వేద మంత్రాలు మంగళ వాయి ద్యాల నడుమ కన్నుల విందుగా సేవ పై విహరింపజేశారు. సాయంత్రం స్వర్ణరథం లో ఆలయ తీరుమాడ వీధుల్లో లక్ష్మీ సమేత నరసింహుడిని ఊరేగించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, అర్చకులు, వేద పండితులు, ఆలయ ఈవో ఎం.రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, డిఈఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓ రామ్మోహన్, సురేందర్ రెడ్డి ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా



పరమేశ్వరి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలయ కమిటీ, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాపారాయణం, కుంకుమార్చన, లలిత, విష్ణ సహస్రనామాలు తదితర పూజలు చేశారు. ఆలయంలో జరిగే పూజా కార్యక్రమానికి సహకరించిన దాత మంచికంటి రాధయ్య దంపతులను ఆలయకమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, కామిశెట్టి పాండరయ్య, తేరటిపల్లి బుచ్చిరాములు, దాచేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**చింతపల్లి :** దేవాలయ అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





వేస్తుందని చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. ఈరోజు శుక్రవారం రథసప్తమి సందర్భంగా వెంకటేశ్వర స్వామి కొండపైన వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూరే లక్ష్మణ్ గుప్తా ఎండోమెంట్ అధికారులచే ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ ధర్మకర్తలుగా మద్దెల కృష్ణ, గడ్డం ఆంజనేయులు, కొడుదుటి లక్ష్మమ్మ జంగయ్య, చెపూరి నారాయణ చారి, ఆలయ అర్చకులుగా దేరం భాస్కర్ శర్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగురేకుల గోవర్ధన్, పూజారి పవన్ శర్మ, ఎండోమెంట్ అధికారులు, వెంకటలక్ష్మి, వ్యాపారస్తులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# హాస్టల్ విద్యార్థుల హత్య

## జన్వాడ బాధితులపై దాడి పై ఎమ్మార్వోకు వినతి పత్రం



హాలియా, మేజర్‌న్యూస్ : సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థినుల హత్య పై మరియు జన్వాడ బాధితులపై జరిగిన దాడి విషయంలో ప్రభుత్వం స్పందించాలని బహుజన్ సమాజ్ పార్టీలినాయకులు శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన అనుముల మండల తహశీల్దార్ జయ శ్రీకి వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ సెక్రటరీ తక్కెలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భువనగిరి, సూర్యాపేట సాంఘీక సంక్షేమ హాస్టల్లో విద్యార్థినుల వరుస హత్యల విషయం లో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేసి రాష్ట్రంలో ఉన్న ప్రతి (ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ) సాంఘీక సంక్షేమ హాస్టల్ కు ఒక సైకాలజిస్ట్ ను ఏర్పాటు చేయాలని చనిపోయిన ప్రతి విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రే షియా వెంటనే ప్రభుత్వం ప్రకటించిచాలని మరియు రంగారెడ్డి జిల్లా లోని జన్వాడ లో ఆర్ ఎస్ ఎస్ గూండాలు చర్చి కూలగొట్టి స్థానిక దళిత , మైనార్టీ లపై విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వారిపై తక్షణమే ప్రభుత్వం స్పందించి వారిని కఠినంగా శిక్షించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కుక్కముడి ముత్యాలు, అనుముల మండల అధ్యక్షుడు జిల్లా మధు, పెద్ద వూర మండల నాయకులు రవి కుమార్, శేఖర్, లక్ష్మయ్య, శంకర్, ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి

# దేవాలయ ఆలయ ధర్మకర్తగా ఇడుకుల్ల రామ్మోహన్

## శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు కుటుంబ సభ్యులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఆలయ ధర్మకర్తగా గోడకొండ్ల గ్రామానికి చెందిన గురు స్వామి కీర్తిశేషులు ఇడుకల్ల ఏట్టయ్య కుమారుడు రామ్మోహన్ ఎండోమెంట్ అధికార సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోడకొండ్ల గ్రామ ప్రజలు, మిత్రులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వూరే లక్ష్మణ్, అంగరేకుల గోవర్ధన్, లక్ష్మణ్ సాగర్, రాజు, పాలకుర్ల కృష్ణ, పూజారి ప్రవీణ్ శర్మ, సోదరుడు భరత్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు ఉపాధ్యాయులకు వేయవద్దు

## ప్రభుత్వ ఉత్తర్వులను ఉప సంహరించుకోవాలి

## నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు విధులు కేటాయిస్తూ పాఠశాలల విద్యా కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులు వెంటనే ఉపసంహరించుకోవాలని టిఎస్‌యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు పెరుమాళ్ళ వెంకటేశం లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరినారు. ఈ విధానం వల్ల సగం మంది ఉపాధ్యాయులు ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యాబోధనకు దూరమవుతారని తెలిపారు. విద్యా సంవత్సరం చివరిలో భోధన చాలా ప్రాధాన్యత ఉంటుందని వారు పేర్కొన్నారు. పాఠాలను రివిజన్ చేసి ఏప్రిల్ నెలలో సమ్మేటివ్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాల్సి ఉన్న ఈ తరుణంలో ఉపాధ్యాయులకు ఇంటర్ పరీక్షల ఇన్విజిలేషన్ విధులు వేయడం వల్ల, పాఠశాల నిర్వహణ అస్తవ్యస్తమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభావం వచ్చే విద్యా సంవత్సరం పైన పడుతుందని వారు తెలిపారు. ఇంటర్ విద్యలో దాదాపు 25% విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో 75 శాతం మంది ప్రవేట్ జూనియర్ కాలేజ్‌లో చదువుతున్నారు. కాబట్టి ప్రైవేట్ జూనియర్ కాలేజ్‌లో పనిచేస్తున్న ప్రవేట్ జూనియర్ కళాశాల అధ్యాపకులను కూడా ఇన్విజిలేషన్ విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. సబ్జెక్ట్ మార్పులతో వారికి ఇన్విజిలేషన్ విధులు కేటాయించాలని వారు ప్రభుత్వానికి సూచించారు.

# క్రూజర్, బైకు ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

## మాల్ పీపుల్స్ హాస్పిటల్‌లో చికిత్స

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం సాగర్ హైవేపై క్రూజర్ వాహనం పల్సర్‌కు ఢీకొని తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం సాగర్ హైవే జేపీ వెంచర్ సమీపంలో ఏపీ 22వై 9710 అనే తుఫాను వాహనము అందుగుల గ్రామానికి చెందిన బైకని పెద్దయ్య కురుమేడు ఫంక్షన్‌కు హాజరై తిరిగి తన స్వగ్రామము అందుగులకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బైకుకు టక్కరి ఇవ్వడంతో ఫ్యాషన్ ప్రో నడుపుతున్నటువంటి పెద్దయ్య కాలు, చేయి విరగగా మాల్‌లోని పీపుల్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. చింతపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఈనెల 19న వెల్లంకి గ్రామానికి గవర్నర్ రాక

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ కవి రచయిత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది,ఈసందర్భంగా ఈనెల 19న వెల్లంకి గ్రామానికి రాష్ట్ర గవర్నర్ తమళసై సౌందర్య రాజన్ విచ్చేయనున్నారని, ఆచార్య కురెళ్ళ గ్రాందాలయను ఆవిష్కరించనున్నారని, గ్రంద్రాలయం చైర్మన్ కూరెళ్ళ నర్సింహాచారి శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమళసై సౌందర్య రాజన్, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను సన్మానించానున్నరని, కూరెళ్ళ నర్సింహాచారి అన్నారు.

### కేసిఆర్ ప్రభుత్వంలో చేపట్టిన ఉద్యోగాల నియామకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం

# 27వేల ఉద్యోగాలు ఇచ్చినమని చెప్పుకోవడం సిగ్గుచేటు

### – బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : స్థానిక నల్లగొండ జిల్లా కేంద్రంలోని వీటి కాలనీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కేసిఆర్ మొట్టమొదటి అసెంబ్లీ సమావేశంలో లక్షా ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట ప్రకారం ఇప్పటికే ఒకలక్షా 65వేల ఉద్యోగాలు ఆయా ప్రభుత్వసంస్థల్లో నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కేసిఆర్ చేపట్టిన పోలీసు, మరియు నర్సులు, గురుకుల ఉపాధ్యాయులకు నియామక పత్రాలు ఇచ్చి మేమే 27వేల ఉద్యోగాలు ఇచ్చినమని చెప్పుకోవడం సిగ్గుచేటైన చర్య అని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం నిరుద్యోగులకు 5వేల రూపాయలు భృతీ మరియు ఫిబ్రవరి 01కి ఇస్తామన్న గ్రూపు-1 నోటిఫికేషన్ మరియు గురుకులాల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ అధ్యాపకులకు తక్షణమే ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ యువత పక్షాన ప్రభుత్వంను డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇస్తామన్న 2లక్షాల ఉద్యోగాలకు ప్రతిసంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నియామకాలు చేపట్టాలని ప్రభుత్వంను హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు నోముల శంకర్ యాదవ్, నర్సింహా, కిరణ్, రాకేష్, గణేష్, లింగస్వామి, నానియాదవ్, గజ్జి రాజు, మేడబోయిన రాజు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి



కోదాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 20న సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తిలో జరిగే టీయూడబ్ల్యూజే సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తూములూరి సత్యనారాయణ కోరారు. జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు సామేలు, నలమాద పద్మావతి హాజరవుతారాన్నారు. జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టులు గోళ్ళ నరేష్ కుమార్, షేక్ అబ్దుల్ రహీముద్దీన్, రవి, సైదులు, వీరన్న, వినోద్, ఉపేందర్ రావు, వీరబాబు పాల్గొన్నారు.

# మునగాల సిఐ గా రామకృష్ణా రెడ్డి భాధ్యతలు స్వీకరణ

మునగాల,మేజర్‌న్యూస్:మునగాల సిఐ గా రామ కృష్ణా రెడ్డి గురువారం భాధ్యతలు స్వీకరించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో అందరి సహాకారం తో శాంతి భద్రతల పరి రక్షణ కు కృషి చేస్తానన్నారు.ఈ సంధర్భంగా స్థానిక ఎస్ఐ అంజి రెడ్డి ,సిబ్బంది నూతన సిఐ ని ఘనంగా అభినందించారు.

# కోదండ రామాలయం పునః నిర్మాణానికి భారీగా విరాళాలు



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కోదండ రామాలయం పునః నిర్మాణానికి పలువురు భక్తులు భారీగా విరాళాలు అందజేసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. పట్టణానికి చెందిన సూరే రాఘవరావు రూ.12 లక్షలు, ఇమ్మడి రమేష్ రూ.10లక్షలు, నీలా సత్యనారాయణ రూ.10 లక్షలు, చీదెళ్ల కృష్ణమూర్తి రూ.10 లక్షలు, కాటేపల్లి నరసింహారావు రూ.120 లక్షలు, చక్కా హరిబాబు రూ. 10లక్షలు, కాకుమాను శ్రీపతి రెడ్డి రూ.10ల క్షలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కమిషనర్‌ను కలిసిన కో ఆప్షన్ సభ్యురాలు జానకి ఏసయ్య



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : మునిసిపాలిటీ కమిషనర్ రమాదేవిని క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి ఏసయ్య దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# డీఎస్పీ, సీఐలకు పలువురు నాయకుల శుభాకాంక్షలు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డిలు నూతనంగా భాధ్యతలు చేపట్టడంతో పలువురు నాయకులు వీరిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైశ్య నాయకులు కుక్కడపు బాబు, మధు, అశోక్, జగిని ప్రసాద్, చల్లా అశోక్, సన్నే రామకృష్ణ, సతీష్, శంకర్, భరత్ కలిశారు.

# ఎస్సీ ఎస్టి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎస్.ఐకు సన్మానం

నడిగూడెం, మేజర్ న్యూస్.

మండలంలో నూతననంగా బాధ్యతలు చేపట్టిన ఎన్ఐ జి. అజయ్ కుమార్‌ను మండలంలోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కత్తి



వెంకటేశ్వర్లు, ఏపూరి పర్వతాలు, శ్రీధర్, నందిగామ ఈశ్వర్,ఎ వెంకటేశ్వర్లు, రవికిష్ణ, కెశాంతయ్య, నాగరాజు,సిహెచ్ సాంబయ్య, శ్రీనివాసు, అంబేద్కర్, కోటయ్య మహేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్నా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన అడిషనల్ ఎస్పీని సన్మానించిన జగిని వెంకన్న



అర్బన్ మేజర్ న్యూస్ః నల్లగొండ జిల్లా నూతన ఎఎస్పీగా రాములు నాయక్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి బొకే చేనేత శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా గత 65 సంవత్సరాల నుండి వస్త్ర వ్యాపారం చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న జగిని సేవల గురించి, ప్రతీ సంవత్సరం చలివేంద్రములు, బారికేడ్స్ సిట్టింగ్ బెంచెస్, వినాయక మట్టి విగ్రహాల పంపిణీ, ప్రజా సేవా కార్యక్రమంల గురించి వివరించారు. అలాగే జగిని దంతశాత ద్వారా కూడా బీదవారికి ఉచిత ట్రీట్‌మెంట్ సేవలు అందిస్తున్నామని డాక్టర్ జగిని ఆదిత్య తెలిపారు. ఈ సందర్బంగా ఎఎస్పీ రాములు నాయక్ జగిని వెంకన్నను అభినందించారు.

# అనుముల మండల శాఖ భారత్ బంద్‌కు మద్దతు




హాలియా, మేజర్‌న్యూస్ : భారతదేశ వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టినటువంటి భారత్ బందును విజయవంతం చేయాలని నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు ప్రకటిస్తున్న యుఎస్‌పిసి హాలియా డివిజన్ కేంద్రం మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, సీనియర్ యుటిఎఫ్ నాయకులు కోడుమూరి వెంకట్రామిరెడ్డి, అనుముల మండల ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, ప్రశాంత్ కుమార్, మాలి పద్మావతి, జ్యోతిలక్ష్మి, కల్ప లత, వెంకట్రాం రెడ్డి, శీలం చంద్రయ్య, మహమ్మద్ ఫిరోజ్, అంజయ్య, షర్ఫుద్దీన్, అక్కయ్య బాబు, నాగేశ్వర్, అస్మా, గిరిజ, శకుంతల, అంజమ్మ, వసంత, భాస్కర్, రాజా పంకజ్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోకు సన్మానం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల నూతన ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి సునీత ను మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి, సోమ్లా తండ ఎంపీటీసీ సజ్జన్ నాయక్, పిఆర్ఏఈ లావణ్యలు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు.



సూర్య



# నిరసన ప్రదర్శనలో కదం తొక్కిన కార్మికులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బీజేపీ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమం విజయవంతం అయింది. గుట్ట పట్టణంలో కార్మికులు భారీ ప్రదర్శన ర్యాలీని సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రారంభించారు. ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్, ఐఎఫ్టీయూ, బీఆర్టీయూ, టీఎస్టీయూసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాని కార్మికుల హక్కుల కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్నారని మండిపడ్డారు.

**నల్గొండ టౌన్ :** రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం




కార్మిక సంఘాల సిఐటియు ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో మర్రిగూడ చౌరస్తా నుండి బస్టాండు కూడలి వరకు ప్రదర్శన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన రైతాంగ ధార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. కార్మికులు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రైతుకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఉపాధి కూలీలకు రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశ వెలిగిపోతుంది అచ్చేదిన్ ఆగయా విశ్వ గురువు ఆత్మనిర్బన్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత విధానాలు ఇచ్చిన ఏమి వర్గ పెట్టలేదని బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆమె ఇచ్చారని మిగిలిపోయింది అని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల వరం చేస్తుందని ఊహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలను తెగ నమ్ముతుందని అన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రవేటికరం చేస్తుందని అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని అన్నారు కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని సమ్మె హక్కును కాలరాస్తుందని పీఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీరారం చేస్తుందని ఆరోపించారు సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన సూచనలను పాటించే పరిస్థితుల్లో లేదని నూతనంగా 12 గంటలు పని విధానం తీసుకురావడానికి కుట్ర చేస్తుందన్నారు నాలుగు లేబర్ కూడా రద్దు చేయాలని కనీస వేతన చట్టాలను అమలు చేయాలని వెంటనే ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం ఐకెపి వివో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్కీం వర్కర్‌ను పర్మనెంట్ చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లైమ్లను పెండింగ్‌లో ఉన్న కార్డులను వెంటనే ఇవ్వాలని ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఏర్పుల యాదయ్య సిపిఐ మండల నాయకులు బుర్ర శేఖర్, అబ్బనగౌని కృష్ణయ్య ఎరుకలి యాదయ్య అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శోభ కే రజిత జయశ్రీ విజయలక్ష్మి ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి జంపాల వసంత ఏర్పుల పద్మ ధనమ్మ బి అరుణ పందుల పద్మ దుర్గమ్మ సైదాబీ కంసల్య బాలమణి ఐకెపి వివో ఏల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రంగినేని చంద్రకళ వంపు సుమలత నక్క సిరియాల పద్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఒట్టిపల్లి హనుమంతు ఊరు పక్క లింగయ్య మంజుల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నామ సైదులు యాదయ్య హమాలీ వర్కర్స్ యూనియన్ బి.యాదయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్,మతతత్వ విధానాలపై కార్మికుల




దిక్కార పతాకం కార్మికుల సమ్మె అని, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సమ్మె సందర్బంగా మండల కేంద్రంలో బారి ర్యాలీ నిర్వహించి సుభాష్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో కార్మికులు,రైతులు,కూలీలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారని ఆయన విమర్శించారు. కార్పోరేట్లకు అనుకూలమైన చట్టాలు తీసుకువచ్చి దేశాన్ని దోచుకుతింటుందన్నారని మతం పేరుతో వైషమ్యాలు సృష్టించి అధికారమే లక్ష్యంగా పనిచేస్తుందని. నాలుగు లేదర్ కోడ్, మూడు రైతు చట్టాలతో రైతులు, కార్మికులను నిర్వీర్యం చేస్తూందని ఆయన అన్నారు. ఐసిడిఎస్ లకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించి అంగన్ వాడీ వ్యవస్థను ప్రశ్నార్థకంగా మారుస్తుందని, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారని, మేక అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొర్గె సోములు, వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, అంగన్ వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బాదె మంజూల, లళిత, బద్రున్నిసా, సుజాత, నకిరేకంటి రాము, భూడిద భిక్షం,వంగాల మారయ్య, కందుల హనుమంతు, కల్లూరి నగేష్,దండిగ అంజయ్య, గంటెపాక శివ కుమార్, బల్గూరి అంజయ్య,మీర్ ఖాజాఅలీ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** నేడు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శు



క్రవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహా, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గొర్గె నర్సింహా పాల్గొని మాట్లాడారు. కేంద్ర బిజెపి కార్పొరేటు మతతత్వ విధానాలను ప్రతిఘటించలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే పది సంవత్సరాలు పూర్తైన  రైతాంగ కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించలేదని భారత్ వెలిగిపోతుంది అచాదిన్ ఆయేగా విశ్వ గురువు ఆత్మనిర్బంర్ భారత్ మేకిన్ ఇండియా వంటి మోస పూర్విత వాగ్దానాలు ఇచ్చి అమలు చేయాలేదని, ఊట్కూరి నర్సింహా,గోర్గె నర్సింహ్మా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బత్తుల సత్తయ్య, సింగం రమేష్, తోటకూర అంజయ్య, మెటే నగేష్, అచ్చులు, బండ స్వామి, గొర్గె రవి,లింగస్వామి, పెంటయ్య పాల్గొన్నారు.

**మునుగోడు :** రైతు నల్ల చట్టాలను రద్దు చేసి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి అని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ, తెలంగాణ రైతు సంఘం మరియు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించినారు. అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం మరియు జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలం లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం వచ్చిన 10 సంవత్సరాలలో రైతులకు ,కార్మికులకు ఇబ్బంది పెట్టే కార్మిక చట్టం తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడానికి ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి ఆ బోర్డు ద్వారా పెన్షన్ రూ. 10,000 రూపాయలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి పెన్షన్ నెలకు 5000 ఇవ్వాలని కోరారు.ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబాలలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని మరియు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టినందున ఆటో కార్మికులు పూర్తిగా నష్టపోతున్నందున వారికి నెలకు పదిహేను వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు సురిగి చలపతి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది



యాదయ్య, మందుల పాండు, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఈద యాదయ్య, హమాలి కార్మిక సంఘం నాయకులు దామ ఖాసిం, చందపాక యాదయ్య, ఆటో కార్మికులు భిక్షం, మాధవన్ నరసింహ చిరంజీవి యోజన నాయకులు బండారు శంకర్, దశరథ, సతీష్, నాయకులు చాపల విప్లవ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చండూర్ :** కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యరిరేక విధానాలు నశించాలని




నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీ నారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా ఇందిరాగాంధీ చౌరస్తా నుండి చండూర్ మార్కెట్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. రాజీవ్‌గాంధీ సెంటర్లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ంలో బీజేపీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జెర్రిపోతులు ధనుంజయ గౌడ్, సీఐటియు జిల్లా నాయకులు మోగుదాల వెంకటేశం, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నెపర్తి వెంకన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి క త్తుల సైదులు, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాంపల్లి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ముంత వెంకటేశ్వర్లు, హమాలి వర్కర్స్ యూనియన్  అధ్యక్షులు పాశం లింగయ్య, ఉపాధ్యక్షులు చిన్న వెంకన్న, గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల సహాయ కార్యదర్శి వెంకటాచారి, కొండల్, మండల ఉపాధ్యక్షులు నాగిళ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

**ఏఐటీయూసీ, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో**

కే ంద్రప్రభుత్వం అవలంబిస్తు ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పకొట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. చండూరు, మర్రిగూడెం ఆటో యూనియన్ అధ్యక్షులుగా జిట్టగోని యాదయ్య, ప్రధాన కార్యదర్శి సామశంకర్ రెడ్డి, గట్టుప్పల్ ఆటో యూనియన్ అధ్యక్షులు జావెద్, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, కారింగ్ శ్రీను, దశర థ, రమేష్, గిరి, నరసింహ, శ్రీను, లింగస్వామి యాదయ్య, సైదులు, కోన రాములు, విటల్, నరసింహ, లింగస్వామి వెంకన్న పాల్గొన్నారు.

కార్మిక కర్షకుల రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రుక్రవారం మండల కేంద్రంలో దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కార్మిక, కర్షక సంఘాలలదో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిఐటియ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, అనంతల కృష్ణయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు వీరాంజనేయులు, సిఐటియు నాయుకులు ఎస్కే లతిఫ్ బాబు, వల్లపు శ్రీను, పల్లపు తిరుమలి, గుంజే పెద్ద ఎంకన్న , మహబూబ్, కోటయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

**మునగాలలో...** మునగాలలో అఖిల పక్షం ఆధ్వర్యం లో గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు. మండల కేంద్రం లో సిఐటీయూ,ఐఎన్‌టీయూసీ,ఏఐటీయూసీ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యం లో నిరసన ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు వంటా వార్పు బంద్ చేసి సమ్మె లో పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండలి చైర్మన్

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి







కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రైతు బంధు మండల మాజీఅధ్యక్షుడు కేసాని లింగారెడ్డి అరుణ దంపతుల చిన్న కుమారుడు కేసాని సుధీర్ రెడ్డి- జ్ఞానేశ్వరి వివాహ వేడుకలు అనంతరం కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంఆర్ గార్డెన్‌లో జరిగిన రిసెప్షన్ మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు దేవరకొండ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన అధికారులు, పలువురు బంధువులు, స్నేహితులు సైతం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి తో పాటు, సీఐ శంకర్ రెడ్డి, ధనుంజయ గౌడ్, ఎస్సై రామ్మూర్తి, నాయకులు ఈవీఎన్ రెడ్డి, మాధవరావు, యుగంధర్ రెడ్డి, సర్వయ్య, అబ్బన బోయిన శ్రీనివాస్ యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, మాడుగుల యాదగిరి, వేమన్ రెడ్డి, కోట్ల జగదీష్, శ్రీనివాస్, వెంకటేష్, రవీందర్ రెడ్డి, కాశయ్య, పిన్నపురెడ్డి [illegible]రెడ్డి, నరేష్, అశోక్, కృష్ణ, పలువురు పాల్గొన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా పుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ ః కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్దాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చుట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్దాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.


# ఒకే భాష ఎవరి కోసం..?

***"జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్ఛల జలధితరంగ!"...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందుడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!? అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 17,47,078.

# అసెంబ్లీలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

## యాదాద్రి అభివృద్ధి నిధుల దుర్వినియోగం పై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలి : విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధి పేరుతో రూ. 1400 కోట్లు ఖర్చు చేసి.. అందులో 50% నిధులు స్వలాభం కోసం వాడుకున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన ఆలేరు నియోజకవర్గం సమస్యలపై ఏకరువు పెట్టారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో గంధమల్ల ప్రాజెక్టును ప్రపోజ్ చేశారని, ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తే సుమారు 10 మండలాలు సస్యశ్యామలం అవుతాయని, ప్రభుత్వం నిధులు విడుదల చేసి గంధమల్లను పూర్తి చేయాలన్నారు. బస్వాపురం ప్రాజెక్టును 0.8 టీఎంసీలకు చేస్తే సుమారు 1.88 లక్షల ఆయకట్టు సాగులోకి వచ్చేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లుగా ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందన్నారు. 2017లో 9.8 టీఎంసీలకు పెంచుతామన్న కేసీఆర్ నిధులు మాత్రం విడుదల చేయలేదని తెలిపారు. నూతన మండలం మోటకొండూరులో ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవని, నియోజకవర్గంలో రహదారులు అధ్వాన పరిస్థితికి చేరాయని నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.

# రూరల్ సీఐని కలిసిన ఎంపీపీ, మండల పరిషత్ సిబ్బంది

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రూరల్ సీఐ రజితారెడ్డిని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ రామచంద్రరావు, ఎంపీఓ పాండు యాదవ్, తూమాటి వరప్రసాద్ రెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, రేవూరి వెంకటాచారి, రవి కలిసి సీఐకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.



# నూతన సీఐగా డి.శ్రీనివాస్

## సన్మానించిన విలేకరులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నూతన సీఐగా డి.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించినారు. ఇతడు హైదరాబాద్ డిజిపి ఆఫీసు నుంచి బదిలీపై వచ్చినారు. గతంలో తుంగతుర్తి సీఐగా బాధ్యతలు నిర్వహించిన బ్రహ్మమురారి నల్గొండ సిసిఎస్‌కు బదిలీపై వెళ్లారు. నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన డి.శ్రీనివాస్ మాట్లాడుతూ తుంగతుర్తి సర్కిల్ పరిధిలో గల ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులు నూతన సీఐ డి శ్రీనును సాలువతో సన్మానించడం జరిగింది. సన్మానించిన వారిలో ఓరుగంటి సుభాష్, పల్లా సత్యనారాయణ, పోతరాజు వెంకన్న, జలగం అంజి, పెండెం శశి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నూతన చైర్మన్‌గా అంగిరేకుల గోపాల్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నూతన చైర్మన్‌గా అంగిరేకుల గోపాల్ నియమితులయ్యారు. ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలుగా ఇడుకుల్ల రాంమోహన్, సురిగి వెంకటయ్య, కడారి జంగయ్య, గ్యార ఉమ, వైద్యుల ప్రవీణ్ శర్మ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంగిరేకుల. గోవర్ధన్, బెదరకోట భాస్కర్, మదార్, ఖలీల్, కే.శీను, బి.సీతారాములు, కే.రాజేష్, గడ్డం ఆంజనేయులు, రాజు, కే జంగయ్య, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# సీఐ, ఎస్సైలను మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ సభ్యులు

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః భువనగిరి రూరల్ సిఐగా ప్రభాకర్ రెడ్డి,బీబీనగర్ మండల నూతన ఎస్సైగా ఎన్.రమేష్‌లు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ సభ్యులు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎండి మోయిన్, కాసుల రఘునందన్ గౌడ్,పొట్ట నవీన్‌కుమార్, ఎలుగల నరేందర్, కాసుల టోని, బింగి చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## ఎంపీటీసీ గందు వసంతబస్వయ్య యాదవ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు కాక ముందే మన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మండలంలోని వెంకిర్యాల గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణం కోసం 10 లక్షలు రూపాయలు మంజూరు చేయడం హర్షనీయమని,గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎంపీటీసీ గందు వసంతబస్వయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.గ్రామంలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.ప్రతీ ఒక్కరు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.సింగల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు చెరుకు బాల్‌రాజ్ గౌడ్,జంగబుచ్చయ్య,పాండు,యాకర్ రమేష్, వడ్ల లక్ష్మీనారాయణ, రామాంజేయులు, మహేష్, రమేష్, వెంకటేష్, అనిల్, నవీన్ పాల్గొన్నారు.


# చింతపల్లి ఎంపీడీవోగా సి.సుజాత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల నూతన ఎంపీడీవోగా సి.సుజాత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చినట్టు తెలిపారు. మండల ప్రజా పరిషత్ సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# పిల్లల బాధ్యత నాదే

## – పగడాల ముత్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ సహకారం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలానికి చెందిన నారాయణ దాసు కాశీపతి ఈ మధ్య కాలంలో అనారోగ్య కారణంగా మరణించారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. 10 సంవత్సరాల వయసు గల మనశ్రీ 4వ తరగతి, 8 సంవత్సరాల మైత్లీశ్రీ 3వ తరగతి చదువుతున్నారు. తండ్రి మరణంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ చిన్నారుల చదువుకు, శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ బాసటగా నిలిచింది. మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ గురించి తెలుసుకున్న మృతుడి భార్య భవాని మాల్ లో గల ఫౌండేషన్ కార్యాలయాన్ని సంప్రదించారు. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ పగడాల. ముత్తు చిన్నారులను హక్కున చేర్చుకున్నారు. భయమెందుకు నేనున్నానని వారి కుటుంబ సభ్యులకు అభయం ఇచ్చారు. నేటి నుండి చిన్నారుల చదువు తమ ఫౌండేషన్ బాధ్యతేనని అన్నారు. ప్రస్తుత కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులను, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆపద వచ్చినప్పుడు మమల్ని సంప్రదించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాద్దుల శిరీష, కార్యదర్శి పగడాల కళ్యాణ్, మొగిలి కిషన్, మెంబర్ నాంపల్లి. పరమేష్ ఉన్నారు.